
# విద్యా హక్కుకు చట్టపరమైన రక్షణ - ఆర్‌టీఈ

### జూలై 19 తరువాయి

**విద్యాహక్కు చట్టం - 2009**
RTE act -2009

- 1882 హంటర్ కమిషన్ నుంచి 2009 వరకు జరిగిన సదస్సు పోరాట ఫలితమే విద్యాహక్కు చట్టం
- **విద్య ప్రాథమిక హక్కు :** అందరికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అనే అంశంపై అధ్యయనం చేయడానికి 1994లో సైకియ కమిటీని నియమించారు. ఈ కమిటీ సిఫారసులో ప్రాథమిక విద్యను సాధించడానికి DPEP (District Primary Education Program) ను ఏర్పాటు చేశారు.
- భారత రాజ్యాంగంలో 45వ అధికరణలో ఆదేశిక సూత్రాలను అనుసరించి 6-14 సంవత్సరాల వయస్సు ఉన్న వారందరికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అని పేర్కొన్నారు.
- 2002, డిసెంబర్ 12న భారత రాజ్యాంగం 86వ సవరణ ద్వారా 21(ఎ) అధికరణలో విద్యాహక్కు అని పేర్కొన్నారు.
- హక్కును చట్టపరమైన రక్షణ కల్పించడానికి 2005 నుంచి కింది 10 లక్ష్యాలతో పార్లమెంటులో ప్రవేశపెట్టారు




1. 6-10 సంవత్సరాల వారందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య
2. విద్యను అందించడంలో రాష్ట్రాలకు కూడా బాధ్యత
3. ఉపాధ్యాయుని బాధ్యత
4. గుణాత్మక విద్య
5. రాజ్యాంగాన్ని అనుసరించి సిలబస్ రూపకల్పన
6. సమానత్వం, సామాజిక న్యాయం, లౌకిక వాదం అనే పదాలకు ప్రాధాన్యం ఉండాలి.
7. విద్యార్థి అడ్మిషన్ సమయంలో పాలన సంబంధ ఇబ్బందులకు గురిచేయకూడదు (నమోదుకు ప్రాధాన్యం)
8. విద్యార్థి అడ్మిషన్ సమయంలో ప్రవేశపరీక్షలు నిర్వహించడం కానీ డొనేషన్/ క్యాపిటలైజేషన్ వంటివి వసూలు చేయరాదు
9. విద్యార్థి అడ్మిషన్ సమయంలో తల్లిదండ్రులను స్క్రీనింగ్ టెస్టులకు హాజరుకాకుండా చూడాలి
10. ఈ చట్టం అమలు జరిగిన 3 సం.లలోపు (నైబర్‌హుడ్) అందుబాటులో పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి

- నైబర్‌హుడ్/ అందుబాటులో పాఠశాలలు అంటే 1 కి.మీ పరిధిలో 1-5 తరగతుల పాఠశాల, 3 కి.మీ పరిధిలో 6-8 తరగతుల పాఠశాలను ఏర్పాటు చేయాలి.
- వీటిని 2009, జూలై 20న రాజ్యసభ ఆమోదించింది
- 2009, ఆగస్టు 4న లోక్‌సభ ఆమోదించింది
- 2009, ఆగస్టు 26న రాష్ట్రపతి సంతకం చేయడంతో దీన్ని ఆర్‌టీఈ యాక్ట్ 2009గా పేర్కొంటారు 2010, ఏప్రిల్ 1 నుంచి జమ్ము కశ్మీర్‌కు మినహాయింపు ఇస్తూ భారతదేశం మొత్తానికి ఈ చట్టాన్ని వర్తింపజేశారు.
- ఆర్టికల్ 370, 35(ఎ) ను అనుసరించి ఈ చట్టం జమ్మూ కశ్మీర్‌కు కూడా వర్తిస్తుందని నిపుణుల అభిప్రాయం
- ఈ చట్టంలో 7 అధ్యాయాలు 38 సెక్షన్లు ఉంటాయి

**దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్యాకల్టీ,**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్,**
**వికారాబాద్**

## విద్యాహక్కు చట్టం - 2009

### అధ్యాయం 1

**ప్రాథమిక సమాచారం**
(Priliminary Information)

1(1) - విద్యాహక్కు చట్టం 2009 (ఆర్టీఐ యాక్ట్ 2009)
1(2) - జమ్మూకశ్మీర్‌కు మినహాయింపు
2(ఎ) - సముచిత ప్రభుత్వం (కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రభుత్వం)
2(బి) - Capitation fees/ donation ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మించి వసూలు చేసేవి
2 (సి) - పిల్లల వయస్సు 6-14 సంవత్సరాలు
2 (డి) - అణగారిన వర్గం (ఎస్సీ, ఎస్టీ, సీడబ్ల్యూఎస్ఎన్, అనాథలు, వీధి బాలలు)
2 (ఇ) - బలహీన వర్గం (బీసీలు, మైనారిటీలు, వార్షిక ఆదాయం రూ.60,000 కంటే తక్కువ కలిగి ఉన్న 'ఓసీ'లు)
2 (ఎఫ్)-ప్రాథమిక విద్య (1-8 తరగతి)
2 (జీ)-సంరక్షకులు (తల్లిదండ్రులు, కోర్టు నియమించిన సంరక్షకులు)
2 (హెచ్)- స్థానిక ప్రభుత్వం (లోకల్ గవర్నమెంట్), మున్సిపాలిటీ, జిల్లా పరిషత్, పంచాయతీ, వీటి పరిధిలోని అధికారులను స్థానిక అధికారులు అంటారు. కలెక్టర్, డీఈవో, ఎంఈవో, సర్పంచ్, హెచ్ఎం, ఉపాధ్యాయులు
2 (ఐ)-కేంద్రస్థాయిలో విద్యాహక్కు చట్టం పర్యవేక్షణ బాధ్యతలు కలిగిన సంస్థ NCPCR (National Commission for Protection of Child Rights) జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సమితి

ఎన్‌సీపీసీఆర్ - ప్రధాన కార్యాలయం - ఢిల్లీ

- బాలల హక్కుల చట్టం 2005ను అనుసరించి ఎన్‌సీపీసీఆర్‌ను 2007లో ఏర్పాటు చేశారు
- ఎన్‌సీపీసీఆర్ తొలి చైర్‌పర్సన్ గా రామన్ మెగసెసె అవార్డు గ్రహీత 'శాంత సిన్హా'
- శాంత సిన్హా గతంలో రంగారెడ్డి జిల్లాలోని శంకరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంవీ ఫౌండేషన్ (మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్)కు వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేశారు
- ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

**2(ఎం) - షెడ్యూల్**

- ఈ చట్టానికి అనుబంధంగా చివరిలో చేర్చారు. దీనిలో పాఠశాల పనిదినాలు, ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి వివరించారు

**2 (ఎన్) - పాఠశాల**

- ఇది 4 రకాలు

ఎన్ 1 - గవర్నమెంట్ స్కూల్ (ఫ్రీ)
ఎన్ 2 - ఎయిడెడ్ స్కూల్ (ఫ్రీ)

- 1854 సం.లో చార్లెస్ ఉడ్ / ఉడ్స్ డిస్పాచ్ సిఫారసుతో ఎయిడెడ్ స్కూల్‌కు నాంది పలికారు

ఎన్ 3 - నిర్దిష్ట కేటగిరీ
ఎన్ 4 - ప్రైవేటు స్కూల్
2 (పి) - నిర్దిష్ట కేటగిరీ (స్పెసిఫిక్ స్కూల్) (అండర్ సెంట్రల్ గవర్నమెంట్)

- కేంద్రీయ విద్యాలయ (కేవీఎస్), నవోదయ విద్యాలయ, సైనిక్ స్కూల్ (కేజీబీవీ) (6-12), సాంఘిక సంక్షేమ (సోషల్ వెల్ఫేర్), ఎస్సీ సంక్షేమ, ఎస్టీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు ఆశ్రమ్ (ఎస్టీ), టీఎస్ఎస్ఎస్ (తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్స్)

2 (క్యూ) - రాష్ట్ర స్థాయిలో విద్యాహక్కు చట్టం పర్యవేక్షణ బాధ్యత కలిగిన సంస్థ (ఎస్‌సీపీసీఆర్) రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి

- రాష్ట్రాల్లో ఎస్‌సీపీసీఆర్ ఏర్పడేంత వరకు ఈ చట్టం అమలు జరిగిన 6 నెలల్లోపు రాష్ట్ర విద్యాహక్కు పరిరక్షణ అథారిటీని స్థాపించాలి.
  1 చైర్మన్, 4 సభ్యులు ఉంటారు.
- చైర్మన్ - విద్యా విషయకంగా పేరుపొందిన వ్యక్తిగాని, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి గాని, బాలల విషయంలో కృషి చేసిన వ్యక్తిగాని అయి ఉండాలి. ఈ అథారిటీ ఎస్‌సీపీసీఆర్ ఏర్పడిన తరువాత రద్దవుతుంది.

### అధ్యాయం 2

**ఉచిత నిర్బంధ విద్యా హక్కు**

- సెక్షన్ 3 - ఎన్1, ఎన్2 పాఠశాలల్లో అన్ని వర్గాల వారు ప్రాథమిక విద్యను ఉచితంగా పూర్తి చేసుకోవచ్చు.
- సెకన్ 4 - వయస్సుకు తగిన తరగతిలో నేరుగా ప్రవేశం. ఈ విధంగా చేరిన పిల్లలకు ప్రత్యేక శిక్షణను అందిచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది.
- ఏదైనా కారణం వల్ల 14 సంవత్సరాల్లోపు ప్రాథమిక విద్య పూర్తి కాకపోతే ఆ తరువాత కూడా వారు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు అర్హులే

**సెక్షన్ 5 - టీసీ అడిగే హక్కు**

- ప్రాథమిక విద్య పూర్తి చేయడానికి టీసీ అడిగే హక్కు ఉంది. ఈ టీసీ సహాయంతో ఎన్1, ఎన్2 పాఠశాలలకు స్థానికంగా జిల్లా వెలుపలకు, రాష్ట్ర వెలుపలకు బదిలీ కోరుకోవచ్చు. టీసీ అనేది అడ్మిషన్ కారాదు. టీసీ ఇవ్వడానికి నిరాకరిస్తే టీసీ లేదని అడ్మిషన్ నిలిపివేస్తే తక్షణం స్థానిక అధికారికి ఫిర్యాదు చేయాలి.

### అధ్యాయం 3

**సముచిత ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం, సంరక్షకుల విధులు**

- సెక్షన్ 6 - ఒక కిలోమీటర్ పరిధిలో, 3 కి.మీల పరిధిలో పాఠశాలల ఏర్పాటుకు అన్ని ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. 1 కిలోమీటర్ పరిధిలో పాఠశాల ఏర్పాటుకు ఉండాల్సిన కనీస పిల్లల సంఖ్య '20'
- సెక్షన్ 7 - ఈ చట్టంలోని నిబంధనలను అమలు చేయడానికి కావాల్సిన నిధిని సమకూర్చుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది

**కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక విధులు**

- మూలధన ఆవర్తన వ్యయ అంచనాలను కేంద్రమే నిర్ణయిస్తుంది
- ఉపాధ్యాయులకు ప్రమాణాలను రూపొందిస్తుంది
- ఎన్‌సీఎఫ్ రూపకల్పన, అభివృద్ధి
- రాష్ట్రాలు ఈ కరికులమ్‌ను అభివృద్ధి చేసేటప్పుడు కేంద్రం సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది
- రాజ్యాంగంలోని 280 అధికరణను అనుసరించి ఏదైనా ఒక రాష్ట్రానికి అధిక నిధులు ఇవ్వాల్సిన సందర్భంలో కేంద్రం రాష్ట్రపతిని సందర్శించి ఆర్థిక సంఘానికి సిఫారసు చేయమని కోరుతుంది
- సెక్షన్ 8 - సముచిత ప్రభుత్వ విధులు - నిర్బంధ విద్యను అందించాలి

సెక్షన్ 9 - స్థానిక ప్రభుత్వ విధులు నిర్బంధ విద్య - పాఠశాలలో ప్రవేశానికి హామీ, హాజరుకు హామీ, ప్రాథమిక విద్య పూర్తి చేయడానికి హామీ, పర్యవేక్షణ, అందుబాటు, వసతులు, వివక్షకు గురికాకుండా చేయటం, ఉపాధ్యాయులకు శిక్షణ సౌకర్యం
సముచిత ప్రభుత్వం - కొత్త కోర్సుల రూపకల్పన, అకడమిక్ క్యాలెండర్

- స్థానిక ప్రభుత్వం - పాఠశాలలో చేరని పిల్లల వివరాల సేకరణ, పిల్లల రికార్డుల నిర్వహణ, వలస కుటుంబాల పిల్లలకు అడ్మిషన్‌లో ప్రాధాన్యం, అకడమిక్ క్యాలెండర్ అభివృద్ధి
- సెక్షన్ 10 - ప్రాథమిక విద్యలో చేర్పడం సంరక్షకుల బాధ్యత
- రాజ్యాంగంలో ప్రాథమిక విధులను అనుసరించి 51 (ఎ) కె (2)ను అనుసరించి పిల్లలకు విద్యను అందించడం సంరక్షకుల బాధ్యత అని పేర్కొన్నారు.

---

### విద్య, ఉద్యోగ సమాచారం

#### ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్‌లో...

**లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 200 వీటిలో తెలంగాణ-31, ఏపీ-12 ఉన్నాయి
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత. కంప్యూటర్ సిస్టమ్స్ ఆపరేటింగ్, వర్కింగ్ నాలెడ్జ్ తప్పనిసరి, కంప్యూటర్ ఆపరేషన్స్/ లాంగ్వేజెస్‌లో సర్టిఫికెట్ లేదా తత్సమాన కోర్సు చదివి ఉండాలి.
- **ఎంపిక:** ఆన్‌లైన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్య పరీక్షల ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 14
- **వెబ్‌సైట్:** https://www.lichousing.com

#### వరంగల్ నిట్‌లో...

**వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో డిప్యుటేషన్/రెగ్యులర్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** రిజిస్ట్రార్, ఈఈ (ఎలక్ట్రికల్, సివిల్)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** https://nitw.ac.in

#### సీడాక్‌లో...

**చెన్నైలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 135
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ టెక్నీషియన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 16
- **వెబ్‌సైట్:** https://careers.cdac.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ జనరల్ స్టడీస్, డీఎస్సీ: ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# సిప్రి నివేదిక ప్రకారం భారతదేశంలో అణ్వాయుధాల సంఖ్య?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. రెండు రోజుల ఇండియా IORA క్రూయిజ్ టూరిజం సదస్సు ఏ నగరంలో ముగిసింది?
   1. బెంగళూరు 2. న్యూఢిల్లీ
   3. హైదరాబాద్ 4. అహ్మదాబాద్
2. 2024, ఆగస్టులో మొదటి బహుళజాతి వైమానిక విన్యాసం అయిన తరంగ్ శక్తికి ఏ దేశం ఆతిథ్యం ఇవ్వనుంది?
   1. ఇండియా 2. రష్యా
   3. జపాన్ 4. యూఎస్ఏ
3. 2024, జూన్‌లో దేశం తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో క్రీడాకారిణి ఎవరు?
   1) Harleen Deol
   2) Harmanpreet Kaur
   3) Smriti Mandhana
   4) Renuka Singh
4. చెక్ రిపబ్లిక్‌లో జరిగిన గ్రాండ్ ప్రిక్స్ 2024 పోటీలో రజత పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?
   1) Lovlina Borgohain
   2) Sakshi Malik
   3) Nisha Dahiya
   4) Mirabai Chanu
5. 2024, మే లో భారతదేశ టోకు ధరల సూచిక ఎంత?
   1. 1.61 శాతం 2. 2.61 శాతం
   3. 2.10 శాతం 4. 2.41 శాతం
6. ఏషియన్ అసోసియేషన్ ఆఫ్ హెయిర్ రెస్టోరేషన్ సర్జన్స్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
   1. గౌరవ్ బెనర్జీ
   2. జీతా అహిర్
   3. ఇందిరా మణి పాండే
   4. డా. కపిల్ దయ
7. ఎడారీకరణ, కరవును ఎదుర్కోవడానికి ప్రపంచ దినోత్సవం 2024 ఏ తేదీన జరుపుకొంటారు?
   1. జూన్ 15 2. జూన్ 16
   3. జూన్ 17 4. జూన్ 18
8. పీటర్ పెల్లిగ్రిని ఏ దేశ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు?
   1) స్లొవేనియా 2) రొమేనియా
   3) స్లొవేకియా
   4) లిథువేనియా
9. వి.శాంతారామ్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు 2024 ఎవరికి లభించింది?
   1) Subbiah Nallamothu
   2) Neeli Bendapudi
   3) Deepika Misra
   4) Shanti Lakra
10. ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫ్యామిలీ రెమిటెన్సెస్‌ని ప్రతి సంవత్సరం ఏ రోజున నిర్వహిస్తారు?
    1. జూన్ 15 2. జూన్ 16
    3. జూన్ 17 4. జూన్ 18
11. 2024, జూన్‌లో చెన్నైలో ఎం.ఎస్.ఎం.ఈ సెక్టార్ కోసం క్రెడిట్ క్యాంపును ఏ బ్యాంక్ నిర్వహించింది?
    1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    2. యాక్సిస్ బ్యాంక్
    3. ఇండియన్ బ్యాంక్
    4. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
12. గ్లోబల్ విండ్ ఎనర్జీ కౌన్సిల్ ఇండియా చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
    .1) Girish Tanti
    2) Jetha Ahir
    3) Inder Pal singh Bindra
    4) Raj Priy Singh
13. ది అడ్వెంచర్స్ ఆఫ్ ఎడ్-ఎ-మమ్మ : ఎడ్ ఫైండ్స్ ఏ హోమ్' పేరుతో పుస్తకాన్ని ఎవరు ప్రారంభించారు?
    1) అనుష్క శర్మ
    2) అలియా భట్
    3) ప్రియాంక చోప్రా
    4) కత్రినాకైఫ్
14. డేవిడ్ వైన్ ఇటీవలే రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఏ క్రీడకు సంబంధించిన వాడు?
    1. క్రికెట్ 2. టెన్నిస్
    3. బ్యాడ్మింటన్ 4. ఫుట్‌బాల్
15. ప్రపంచ సస్టెయినబుల్ గ్యాస్ట్రోనమీ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహించుకుంటారు?
    1. జూన్ 15 2. జూన్ 16
    3. జూన్ 17 4. జూన్ 18
16. మురళీధర్ చంద్రకాంత్ భండార్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్రానికి చెందిన మాజీ గవర్నర్
    1. కేరళ 2. ఒడిశా
    3. ఆంధ్రప్రదేశ్ 4. తెలంగాణ
17. ద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించే అంతర్జాతీయ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
    1. జూన్ 14 2. జూన్ 17
    3. జూన్ 18 4. జూన్, 19



18. పూర్వాంచల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిక్విడేషన్ తర్వాత నుంచి DICGC డిపాజిట్ పొందగలిగే గరిష్ఠ డిపాజిట్ బీమా క్లెయిమ్ మొత్తం ఎంత?
    1) రూ. 2 లక్షలు 2) రూ. 3 లక్షలు
    3) రూ. 4 లక్షలు 4) రూ. 5 లక్షలు
19. 2024, జూన్‌లో ధనలక్ష్మీ బ్యాంక్ అజిత్ కుమార్ కె.కె ని ఎన్ని సంవత్సరాల కాలానికి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీగా నియమించింది?
    1. 1 సంవత్సరం
    2. 2 సంవత్సరాలు
    3. 3 సంవత్సరాలు
    4. 4 సంవత్సరాలు

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1.2 | 2.1 | 3.3 | 4.1 |
| 5.2 | 6.4 | 7.3 | 8.3 |
| 9.1 | 10.2 | 11.3 | 12.1 |
| 13.2 | 14.1 | 15.3 | 16.2 |
| 17.3 | 18.4 | 19.3 | |

1. పేటీఎం స్వతంత్ర డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. రజనిశ్ కుమార్
   2. జోషిత్ రంజన్ సికిందర్
   3. రాజీవ్ అగర్వాల్
   4. ట్యాబ్‌లెష్ పాండే
2. ఏ భారతీయ సినిమాకు చేసిన సేవలకు నెల్సన్ మండేలా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఎవరు అందుకున్నారు?
   1. గౌరవ్ బెనర్జీ 2. వినోద్ గంటారా
   3. జీతా అహిర్ 4. రాజ్ ప్రియ్ సింగ్
3. 2024, జూన్‌లో రూపే వేవ్ క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఏ బ్యాంకు ఒప్పందం కుదుర్చుకుంది?
   1. ఐసీఐసీఐ బ్యాంకు
   2. యాక్సిస్ బ్యాంకు
   3. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   4. ఫెడరల్ బ్యాంకు
4. ప్రపంచంలోని ప్రీమియర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ ఎక్స్‌పో యూరోసేటరీ 2024ని ఏ నగరం నిర్వహిస్తుంది?
   1. న్యూఢిల్లీ 2. బెర్లిన్
   3. పారిస్ 4. సోఫియ
5. నలంద జిల్లాలోని రాజ్‌గిర్‌లో నలంద విశ్వవిద్యాలయ నూతన క్యాంపస్‌ను ఎవరు ప్రారంభించారు?
   1. అమిత్ షా 2. నరేంద్ర మోదీ
   3. నితీశ్ కుమార్ 4. ద్రౌపది ముర్ము
6. సంఘర్షణలో లైంగిక హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
   1. జూన్ 17 2. జూన్ 18
   3. జూన్ 19 4.. జూన్ 20
7. ఆసియాలో తైవాన్, నేపాల్ తర్వాత స్వలింగ వివాహాలను అనుమతించిన మూడో దేశం ఏది?
   1. జపాన్ 2. ఇండియా
   3. థాయ్‌లాండ్ 4. ఇండోనేషియా
8. మలబార్ రివర్ ఫెస్టివల్ 2024 ఏ రాష్ట్రంలో నిర్వహిస్తారు?
   1. గుజరాత్ 2. నాగాలాండ్
   3. కేరళ 4. మధ్యప్రదేశ్
9. ప్రపంచ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే ను ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?
   1. జూన్ 18 2. జూన్ 19
   3. జూలై 19 4. ఆగస్టు 19
10. వాన్ మిత్ర యోజన కింద హన్ మిత్రలను ఏ రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది?
    1. ఉత్తరప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
    3. హర్యానా 4. రాజస్థాన్
11. సిప్రి నివేదిక ప్రకారం భారతదేశంలో అణ్వాయుధాల సంఖ్య?
    1. 140 2. 172
    3. 192 4. 200

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 4 | 4. 3 |
| 5. 2 | 6. 3 | 7. 3 | 8. 3 |
| 9. 3 | 10. 3 | 11. 2 | |

1. కంటైనర్ పోర్ట్ పెర్ఫామెన్స్ ఇండెక్స్ 2023లో టాప్ 100లో ఎన్ని భారతీయ పోర్టులు స్థానం పొందాయి?
   1. ఏడు 2. ఎనిమిది
   3. తొమ్మిది 4. పది
2. స్విస్ సమావేశంలో ఉక్రెయిన్ ప్రకటనపై సంతకం చేయడానికి ఏ దేశం నిరాకరించింది?
   1. భారత్ 2. శ్రీలంక
   3. నేపాల్ 4. మయన్మార్
3. UNMCR గ్లోబల్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. ఎంఎస్ ధోని 2. జేమ్స్
   3. యువరాజ్ సింగ్
   4. సజనా సంఘి
4. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1. జూన్ 21 2. జూన్ 17
   3. జూన్ 19 4. జూన్ 20
5. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ట్రెంట్ బౌల్ట్ ఏ దేశానికి చెందినవాడు?
   1. ఆస్ట్రేలియా 2. దక్షిణాఫ్రికా
   3. ఇంగ్లండ్ 4. న్యూజిలాండ్
6. ఇటీవల మరణించిన డేవిడ్ జాన్సన్ ఎవరు?
   1. క్రికెటర్ 2. ఫుట్‌బాలర్
   3. రచయిత 4. సినీ నిర్మాత
7. వాధావన్ పోర్ట్ ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?
   1. గోవా 2. కర్ణాటక
   3. ఒడిశా 4. మహారాష్ట్ర
8. క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీపై భారత్-యూఎస్ చొరవ రెండో సమావేశం ఏ నగరంలో జరిగింది?
   1. న్యూఢిల్లీ 2. శాన్‌ఫ్రాన్సిస్కో
   3. న్యూయార్క్ 4. హైదరాబాద్
9. ప్రపంచంలో మొదటి మానవరహిత వ్యవస్థ బలగాలను ఏ దేశం ప్రారంభించింది?
   1. అమెరికా 2. ఉక్రెయిన్
   3. జర్మనీ 4. ఇటలీ
10. కోపా అమెరికా ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2024 48వ ఎడిషన్ ఏ దేశం నిర్వహించింది?
    1. చైనా 2. భారత్
    3. యూఎస్ఏ 4. జర్మనీ
11. ఐక్యరాజ్యసమితి ల్యాండ్ హీరోగా ఎవరు గౌరవించబడ్డారు?
    1. సిద్దేశ్ సకోరె
    2. అలోక్ శుక్లా
    3. పూర్ణిమ దేవి బర్మన్
    4. బీఆర్ కాంబోజి
12. జింబాబ్వేలో కనుగొన్న కొత్త డైనోసార్ జాతి పేరు ఏమిటి?
    1. Tyrannosaurusrex
    2. Musankwa Sanyatiensis
    3. Brachiosaurus altithorax
13. గ్లోబల్ ఎనర్జీ ట్రాన్సిషన్ ఇండెక్స్ 2024లో భారత్ ర్యాంకు ఎంత?
    1. 63 2. 62 3. 61 4. 66
14. ఏ రాష్ట్రంలోని హైకోర్టు 65 శాతం రిజర్వేషన్ చట్టాన్ని కొట్టివేసింది?
    1. రాజస్థాన్ 2. కర్ణాటక
    3. బీహార్ 4. మణిపూర్
15. 18వ లోక్‌సభకు ప్రొటెం స్పీకర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1. ఓం బిర్లా
    2. బి. మహతాబ్
    3. ఉత్పల్ కుమార్ సింగ్
    4. జగదీప్ ధన్‌ఖడ్
16. 'ముఖ్యమంత్రి బెహెన్-బేటీ స్వావలంబన్ యోజన' ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    1. త్రిపుర 2. హర్యానా
    3. జార్ఖండ్ 4. పశ్చిమ బెంగాల్
17. భారత ఆర్మీ వైస్ చీఫ్ ఎవరు?
    1. పవన్ కళ్యాణ్
    2. అజిత్ దోవల్
    3. ప్రేమ్‌సింగ్ తమాంగ్
    4. ఎన్ఎస్ రాజ సుబ్రమణి
18. ప్రపంచంలోని మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఏ దేశం అవతరించింది?
    1. అమెరికా 2. భారత్
    3. సింగపూర్ 4. చైనా

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 2 | 4. 1 |
| 5. 4 | 6. 1 | 7. 4 | 8. 1 |
| 9. 2 | 10. 3 | 11. 1 | 12. 2 |
| 13. 1 | 14. 3 | 15. 2 | 16. 3 |
| 17. 4 | 18. 2 | | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

